క్లుప్తంగా

నేడు విద్యుత్ అంతరాయం

పరిగి: పరిగిలో విద్యుత్ సరఫరాకు ఆదివారం అంతరాయం కలుగుతుందని విద్యుత్ అధికారులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిధిలోని రంగంపల్లి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా విద్యుత్‌లో అంతరాయం ఏర్పడనుందని తెలిపారు. రంగంపల్లి, ఇబ్రహీంపూర్, గడిసింగాపూర్, సోండేపూర్, సాలిపల్లెబాట తండాలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో వినియోగదారులు సహకరించాలని కోరారు.

నిధుల మంజూరు

పెద్దేముల్: పెద్దేముల్ తండా నుంచి ఇందూరు వరకు రోడ్డుపనులకు పీఆర్‌ఆర్ నిధులు మంజూరయ్యాయి. శనివారం తాండూరు పంచాయతీ రాజ్ డీఈ నాగభూషణం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెద్దేముల్ తండా నుంచి ఇందూరు వరకు పీఆర్‌ఆర్ నిధులతో పనులు చేపడుతామన్నారు. ఇందూర్‌తో పాటు జైరాంతండా, గిర్మాపూర్, హన్మాపూర్, ఓంటిమామిడి తండాతో పాటు పలు గ్రామాల ప్రజలకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పీసీసీ మైనార్టీ కన్వీనర్ రియాజ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న నాయకులు

యాలాల: మండల పరిధిలోని జుంటుపల్లి గ్రామానికి చెందిన నాయకుడు ఆశప్ప శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తంరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సిద్రాల శ్రీనివాస్ తదితరులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతదేహానికి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, రవికుమార్, హన్మంత్ రావు తదితరులు ఉన్నారు.

ధారూరులో బీజేపీ సభ్యత్వ నమోదు

ధారూరు: ధారూరు మండల కేంద్రంలో శనివారం బీజేపీ మండల అధ్యక్షుడు ఎం. రమేశ్ సభ్యత్వ నమోదును పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ముందుగా బీఆర్‌ఎస్ నుంచి బీజేపీలో చేరిన ధారూరు పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాజునాయక్‌కు జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో ప్రతీ కార్యకర్త భాగస్వాములై పార్టీకి మద్దతు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ వివేకానంద రెడ్డి, పంపడుగౌడ్, నెల్లి విశ్వనాథం, జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్‌గౌడ్, రాజునాయక్, విజయలక్ష్మి, నరేందర్‌రెడ్డి, కేపీ రాజు తదితరులు పాల్గొన్నారు.

కమాల్‌పూర్‌లో అన్నదానం

యాలాల: మండల పరిధిలోని కమాల్‌పూర్‌లో పంచాయతీ కార్యాలయం సమీపంలో ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదానాన్ని శనివారం కాంగ్రెస్ యువ నాయకుడు లక్ష్మీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించనున్నట్లు రాజు, రాంచందర్, అరవింద్ తెలిపారు.

ఎస్వీఆర్ ఇండస్ట్రీస్‌లో..

దుద్యాల్: మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలోని వివేకనంద యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా వినాయకుడి వద్ద ఎస్వీఆర్ ఇండస్ట్రీస్ అధినేత కమల్‌నాబా చారి శనివారం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మహా వినాయకుడి మండపం దగ్గర అన్నదానం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ పక్కీరప్ప, హన్మంతు, ఆనంద్, వెంకటయ్య, రాంచందర్ తదతరులు హాజరయ్యారు.

అనంతగిరిలో..

అనంతగిరి: గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం పలు మంటపాల్లో అన్నదానం చేపట్టారు. స్థానికంగా ఉన్న దాతల సహాయంతో నిర్వాహకులు మధ్యాహ్నం అన్నదానం చేశారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి..


పూజలో ప్రసన్న

బొంరాస్‌పేట: పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతిని పూజించాలనే ఉద్దేశ్యంతో మండల పరిధిలోని రేగడిమైలారానికి చెందిన ఎఫ్ ప్రసన్న తొమ్మిదేళ్లుగా మట్టి ప్రతిమను ఏర్పాటు చేస్తుంది. పలువురికి ఆదర్శంగా నిలుస్తుంది. పదేళ్ల ప్రాయం నుంచే మట్టి వినాయకుణ్ణి తయారు చేస్తూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని సందేశం ఇస్తుంది. ప్రతి ఇంట్లో ప్రతిష్ఠించి పూజలు చేస్తుంది.


నిండుకుండలా ఆలేడ్ చెరువు


భూగర్భ జలాల్లో నీరు చేరడంతో సంమృద్ధిగా నీరు పోస్తున్న బోరు

నిండుకుండల్లా చెరువులు, కుంటలు

- బోరుబావుల్లో పెరిగిన భూగర్భ జలాలు
- సాగు పనుల్లో రైతులు, కూలీలు
- రబికి జీవం పోసిన వర్షాలు


వరినాట్లు వేస్తున్న రైతులు, కూలీలు

దుద్యాల్: వర్షాకాలం ప్రారంభం నాటి నుంచి ఆశించినంతగా వర్షాలు కురువకపోవడంతో బోరుబావుల్లో నీరు పూర్తిగా అడుగంటిపోయాయి. దీంతో రైతులు పంటలు సాగుచేయడానికి వెనకడుగు వేశారు. కొంత మంది రైతుల బోరుబావుల్లో తక్కువ నీరు చేరడంతో పంటలను పూర్తి స్థాయి విస్తీర్ణంలో వేయకుండా కొంత మాత్రమే సాగు చేశారు. ఆలస్యంగా వర్షాలు కురవడంతో రబీకి జీవం పోసినట్లయిందని రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమై మూడు నెలలు గడిచిన తర్వాత గత 10 రోజుల క్రితం భారీ వర్షాలు కురవడంతో ఎక్కడికక్కడే చెరువులు, కుంటలు నిండుకుండల్లా మారాయి. బోరుబావుల్లో భూగర్భ జలాలు పెరిగాయి. ప్రస్తుతం రైతులు వరి నాట్లు వేసే పనిలో బిజీబిజీగా ఉన్నారు. వర్షాకాలం ఆలస్యం అయిన సరే రైతులు పంటలు పడించుకునే అవకాశం మళ్లి రావడంతో అన్నదాత ఆనందానికి అవదుల్లేకుండాపోయింది. గత 15 రోజుల వరకు కూడా వర్షాలు సంవృద్ధిగా కురుస్థాయి అనే నమ్మకం లేదు. కానీ ఒక్క సారిగా వరుసపెట్టి వర్షాలు కురువడంతో పంటల సాగుకు ఇబ్బందిలేకుండా ఉందని రైతన్నలు చెబుతున్నారు.

రబిలో సాగుచేసే పంటలకు జీవం...

కురిసిన వర్షాలకు ప్రస్తుతం సాగు చేసుకునే పంటలకు కాకుండా మునుముందు రబి కాలంలో సాగు చేసే పంటలకు కూడా జీవం పోశాయని రైతులు వాపోతున్నారు. రబి కాలంలో సాగు చేసే వేరుశనగా, తెల్ల కుసుమ, జొన్న వంటి పలు రకాల పంటల సాగుకు భూములు చదును చేసే పనిలో రైతులు నిమజ్ఞమయ్యారు. చెరువులు కుంటలు నిండుగా ఉండడంతో బోరుబావుల్లో నీటి మట్టం తగ్గిపోకుండా ఉంటాయని చెబుతున్నారు. అందుకుగాను ఆరుతడిపంటలకు సాగు నీటి కొరత ఉండదని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

సిలిండర్ల పంపిణీకి ప్రొసీడింగ్స్ అందజేత


ప్రొసీడింగ్స్ కాపీలను పేదలకు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ధారూరు: కేరెళ్లి గ్రామంలో రూ. 500లకే ఎల్‌పీజీ సిలిండర్లు పంపిణీ చేసేందుకు శనివారం కాంగ్రెస్ నాయకులు ప్రొసీడింగ్స్ కాపీలను పేదలకు అందజేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి అర్హులైన పేదలకు అందించనున్నట్లు తెలిపారు. మహిళా సాధికారత, దారిద్రరేఖకు దిగువ ఉన్న వారి ఇంటింకి వెళ్లి ప్రొసీడింగ్స్ కాపీలు అందజేస్తున్నట్లు వారు వివరించారు. ఈ ప్రొసీడింగ్స్ కాపీలు ఉన్నవారికి ఏజెన్సీ నిర్వాహకులు సిలిండర్లను పంపిణీ చేస్తారన్నారు. సిలిండర్ల పంపిణీలో ఏదైన జాప్యం జరిగితే 1967 లేదా 18004250033 ఫోన్ నంబర్లను సంద్రప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కె. చెన్నారెడ్డి, బి. నాగిరెడ్డి, కె. దయాకర్‌రెడ్డి, ఎ. రాంరెడ్డి. పెంటారెడ్డి, డీలర్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘన నివాళి

కొడంగల్ రూరల్: కామ్రేడ్ సీతారాం ఏచూరికి సీపీఎం కొడంగల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. శనివారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్థాలో సీపీఎం నాయకులు సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స చంద్రయ్య, ఎం.వెంకటయ్య సీతారాం ఏచూరి మృతి యావత్ దేశానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో అనంతయ్య, రాములు, సాయిలు, ఆంజనేయులు, ప్రజా సంఘాల నాయకులు కొత్తురు చంద్రయ్య, రమేష్, బాబు, బలరాం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: దేశం ఒక మంచి నాయకున్ని కోల్పోయిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అక్బర్ అన్నారు. శనివారం వికారాబాద్‌లోని సరస్వతి కళాశాలలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీతారం విద్యార్థి దశ నుంచే ఉద్యమాల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తేజ, అరవింద్, గోపాల్, ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అల్లరాయప్ప జాతర


పూజలో మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

దౌల్తాబాద్: ఇండాపూర్ పంచాయతీ పరిధిలో అల్లరాయప్ప జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శుక్రవారం నుంచి ప్రారంభమైన ఉత్సవాలు శనివారం కూడా పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయంత్రం స్వామి వారికి పల్లకీసేవ చేశారు. గ్రామంలోని హనుమాన్ దేవాలంయం నుంచి భజనలతో ఊరేగించారు. సురాయిపల్లి, కుదురుమళ్ల, యాంకి తదితర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో జాతరకు తరలి వచ్చారు. మాజీఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

ఎస్ఐ ఆనంద్ కుమార్


వాహనాలను సీజ్ చేసిన ఎస్ఐ ఆనంద్

దోమ: ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నింబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం దోమ మండల పరిధిలోని బాసపల్లి గ్రామంలో పరిగి–మహబూబ్ నగర్ ప్రధానరోడ్డుపై వాహనాల తనిఖీ నిర్వహించి నంబర్‌ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నంబర్‌ప్లేట్ లేకుండా రోడ్డుపై ప్రయాణిస్తున్న 30 టూవీలర్, 3 త్రీ వీలర్, 4 ఫోర్ వీలర్ వాహనాలను సీజ్ చేశామన్నారు. ప్రతి వాహనదారుడు సంబంధింత ధ్రువ పత్రాలను తప్పనిసరిగా భద్రపరుచుకోవాలన్నారు. టూ వీలర్ వాహనదారుడు హెల్మెట్, ఫోర్ విల్లర్ వాహనదారులు సీటు బెల్ట్ వేసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపొద్దన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నర్సింహులు, కానిస్టేబుల్స్ హీరాలాల్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు

వాడవాడలా ప్రతిష్ఠించిన గణనాథుల నవ రాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఆయా మండలాల్లో, కాలనీల్లో ప్రజలు కులమతాలకు అతీతంగా గణేశ్ మండపాలు ఏర్పాటు చేసి పూజిస్తున్నారు. చిన్నా, పెద్ద, మహిళలు ఆట పాటలతో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. కొందరు నిర్వాహకులు ఆదివారం నుంచి నిమజ్జనానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు.


పెద్దేముల్: పూజలు అందుకుంటున్న గణపయ్య


కొడంగల్ రూరల్: పూజలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

శుభాకాంక్షల వెల్లువ


తాండూరు: మహేష్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి తదితరులు

తాండూరు: తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తాండూరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులతో కలిసి వెళ్లి మహేష్‌కుమార్ గౌడ్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కే కేశవరావు, వ్యవసాయ శాఖ సలహాదారుడిగా నియమితులైన పోచారం శ్రీనివాస్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఎమ్మెల్యేతో పాటు డీసీసీబీ వైస్ చైర్మన్ రవిగౌడ్, మాజీ జెడ్పీటీసీ ధారాసింగ్, పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, కాంగ్రెస్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శోభారాణి, పెద్దేముల్ మండల అధ్యక్షుడు గోపాల్, గురురాజ్‌జ్యోషి, శంకర్‌రెడ్డి, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

పెద్దేముల్: కాంగ్రెస్ నూతన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను శనివారం పెద్దేముల్, కోటపల్లి మండల కాంగ్రెస్ నాయకులు కలిశారు. కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డకింది అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు మైపాల్‌రెడ్డి, తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ ఉప్పరి మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పరి రవి కుమార్, బంద్యప్ప తదితరులు పాల్గొన్నారు.

యాలాల: ఇటీవల పీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికైన మహేష్‌కుమార్ గౌడ్‌ను శనివారం యాలాల సొసైటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడిగా బాధ్యతలు తీసుకున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు.

గోశాల నిర్మాణానికి భూమి పూజ

కుల్కచర్ల: ఘనపూర్ గ్రామంలోని రామలింగేశ్వర గోశాల నిర్మాణాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నాయకులు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ గోశాల నిర్మాణానికి ఎన్ఆర్ఐ బుయ్యని రాఘవేందర్ రెడ్డి రూ. 60వేలు, కిరణ్ మెదసాని రూ. 20వేలు విరాళం అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి బీజేపీ పట్టణ నాయకుడు వార్ల ఆంజనేయులు, వడ్ల బసప్ప, చారి, బిజ్జారం రాంచంద్రయ్య, కొండ నర్సింలు, మిద్దె వెంకటయ్య, వెణుగోపాల్ గౌడ్, బిజ్జారం రాములు, చీపిరి శ్రీనివాస్, నర్సింలు, చెన్నయ్య, కిశోర్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

కొడంగల్ రూరల్: విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆర్ఎస్‌యూ పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భీమరాజు పేర్కొన్నారు. ఏపీలోని తిరుపతి ఎస్వీ యూనివర్శిటీలో రెవల్యూషనరీ స్టూడెంట్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ మహాసభల్లో భీమరాజు పాల్గొని మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లో విద్యార్థుల సమస్యలను పోరాటాల ద్వారా పరిష్కరించుకునేందుకు క్షేత్రస్థాయి నుంచి సంఘటితం కావాలని పిలుపునిచ్చారు.

ప్రశాంతంగా నిర్వహించుకోండి

మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌కుమార్


మట్టితో గుంతలను పూడ్చివేయిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌కుమార్

పరిగి: వినాయక నిమజ్జనాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని దీనికి ప్రతిఒక్కరూ సహకరించాలని పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని లక్నాపూర్ ప్రాజెక్టులో నిమజ్జనానికి పట్టణం నుంచి ప్రాజెక్ట్ వరకూ గుంతలు పడ్డ రోడ్డును మట్టితో పూడ్చి వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్నాపూర్ ప్రాజెక్టులో గణేశ్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఆదివారం నుంచి నిమజ్జనాలు ప్రారంభం అవుతాయన్నారు. ఈ విషయంలో ప్రతిఒక్కరూ జాగ్రత్తలు పాటించి పోలీసుల, అధికారుల సలహాలు సూచనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జనానికి ఏర్పాట్లు


ఎబ్బనూర్ చెరువును పరిశీలిస్తున్న మంజుల, హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు

మున్సిపల్ చైర్‌పర్సన్ మంజూల

అనంతగిరి: ఈ నెల 17న నిర్వహించనున్న గణేశ్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల పేర్కొన్నారు. శనివారం ఆమె హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు, మున్సిపల్, ఆర్అండ్‌బీ, విద్యుత్, పోలీస్ అధికారులతో కలిసి నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ముందుగా శోభాయాత్ర రూట్‌ను పరిశీలించారు. అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు ఉత్సవ ఏర్పాట్లను పకడ్బందీగా చేపడుతున్నామన్నారు. ప్రజలంతా ఆయా శాఖల అధికారులకు సహకరించాలన్నారు. రోడ్లపై ఎక్కడ గుంతలు లేకుండా పూడ్చాలని ఆదేశించారు. విద్యుత్‌కు అంతరాయం కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. ఏమైన ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందు ఉత్సవ సమితి అధ్యక్షుడు మాధవరెడ్డి, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, టౌన్ సీఐ నాగరాజు, సమితి కన్వీనర్ కృష్ణ పంతులు, మాజీ వైస్‌చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్‌కుమార్, విద్యుత్ ఏఈ పూర్ణచందర్‌రావు, ఆర్అండ్‌బీ వర్క్ ఇన్‌స్పెక్టర్ నర్సింలు, ప్రతినిధులు కేపీ రాజు, నందు, విద్యాసాగర్, ప్రభు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం


అవార్డు, మెమెంటోలతో ఉపాధ్యాయులతో లయన్స్‌క్లబ్ సభ్యులు

కొడంగల్ రూరల్: నియోజకవర్గంలోని ఉపాధ్యాయులకు లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ గవర్నర్ లయన్ డాక్టర్ డి కోటేశ్వర్‌రావు, హెచ్‌ఓడీ ఆఫ్ ఉస్మానియా యూనివర్శిటీ ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డి శనివారం అవార్డులు అందజేశారు. హైదరాబాద్‌లోని నాగోల్, బండ్లగూడ పీబీఆర్ కన్వెర్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రదానం చేశారు. 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండలం నీటూర్‌లో మ్యాథ్స్ బోధిస్తున్న ఉపాధ్యాయుడు శరణ్‌కుమార్, బొంరాస్‌పేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న కాశీపతిలకు శాలువా కప్పి అవార్డు, మెమొంటోలను అందజేశారు. స్థానిక లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ మురహరి వాసిష్ఠ, కార్యదర్శి కె.శివకుమార్‌గుప్తా, ట్రెజరరీ వెంకట్‌రెడ్డి దేశ్‌ముఖ్ అవార్డు అందుకున్న ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

బొంరాస్‌పేట: విధి నిర్వహణలో ఆదర్శంగా పని చేసిన మండలంలోని పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రశంసలు అందుకున్నారు. శనివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. మండలానికి చెందిన భోజన్నగడ్డ తండా విజయలక్ష్మి, బొంరాస్‌పేట సీపీఎస్ లక్ష్మి, చౌదర్‌పల్లి పరమేశ్వరి, అలివేలు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు.